సద్దుల బతుకమ్మ సంబరాలు


జిల్లాకేంద్రం శ్రీనివాసకాలనీలో బతుకమ్మ వేడుకలు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం బతుకమ్మ సంబురాలు కొనసాగాయి. జడ్చర్లలో ఎమ్మెల్యే డా లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతీకాలనీ, శ్రీనివాసకాలనీలోని శ్రీమాతరాజరాజేశ్వరిదేవి మందిరం ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. మూసాపేటలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల వేడుకల్లో పాల్గొన్నారు.


మూసాపేటలో ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల


బతుకమ్మ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


అమిస్తాపూర్ సారిక టౌన్‌షిప్‌లో..


కిష్టంపల్లిలో..


కర్వెనలో..

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

సాక్షినెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం వేడుకలు కొనసాగాయి. పర్వతాపూర్‌లో అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. రాజాపూర్ మండల వ్యాప్తంగా వేడుకలు వైభవంగా నిర్వహించారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో హోమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. దేవరకద్రలో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.


జడ్చర్లలో..


జిల్లాకేంద్రంలో..


తిర్మలాపూర్‌లో హోమం


భూత్పూర్‌లో హోమం


దేవరకద్రలో


పర్వతాపూర్ మైసమ్మ


జడ్చర్ల సాయినగర్ సకలదేవతల ఆలయంలో వేడుకలు

క్రీడలతో గుర్తింపు

బాలానగర్: క్రీడలతో మంచి గుర్తింపు లభిస్తుందని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దరేవల్లి కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిభ కనబరిచిన వారికి నగదు, షీల్డ్‌లు అందజేశారు. పరమేశ్వర్, శశికాంత్ రెడ్డి, కుర్వశ్రీను, గుణవర్ధన్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా పని చేయాలి

చిన్నచింతకుంట: పార్టీ గెలుపే లక్ష్యంగా యువకులు కష్టపడి జిద్దుగా పని చేయాలని జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నియోజకవర్గ యువజన సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వారిని నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ వట్టెం రాజేశ్వరీ, ఎంపీటీసీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

విమర్శిస్తే సహించం

హన్వాడ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై విమర్శలు చేస్తే సహించమని మండల బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. శనివారం కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో జిల్లాకేంద్రానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తిని తమ పార్టీ కార్యకర్తగా చెబుతూ విమర్శలు చేయడం తగదన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఎంపీపీ బాల్‌రాజు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ కృష్ణయ్యగౌడ్, మండల కోఆప్షన్ మన్నన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే జీవితాల్లో వెలుగులు

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆదిలాబాద్‌లో చేపట్టిన మాదిగల విశ్వరూప రథయాత్ర ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌కు చేరుకుందని తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాతపాలమూరు జైభీమ్ చౌరస్తాలో రథయాత్ర వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. వర్గీకరణ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. నాయకులు కంతి ఖాదరయ్య, శ్రీరాములు, పి.వెంకటయ్య, ఏర్పుల నాగరాజు, బోయపల్లి ఆంజనేయులు, రాజారాం, కాన్షీరాం తదితరులు పాల్గొన్నారు.

పొలాల మధ్య క్రషర్ : కలెక్టర్‌కు ఫిర్యాదు

నవాబుపేట: ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా పొలాల మధ్య క్రషర్ ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయటంతోపాటు ప్రకృతిని దహిస్తున్నారని చౌడూర్ గ్రామస్తులు అధికారులకు పిర్యాదు చేశారు. గ్రామ శివారులో 353 సర్వే నంబర్‌లో అక్రమంగా క్రషర్ ఏర్పాటు చేశారని ప్రకృతిని దెబ్బతీస్తున్నారని అమరేష్, నగేష్ తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

కోయిల్‌కొండ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోయిల్‌కొండలో మాజీ ఎంపీపీ అర్జుమాన్‌ఫాతిమా, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సయ్యద్‌శమీమ్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీంకు నివాళి

గండేడ్: ఆదివాసి పోరాట యోధుడు కొమురం భీం ఆశయాలను కొనసాగిద్దామని అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో కొమురంభీం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతోంది. చిన్నచింతకుంటలో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత, .హన్వాడలో మండల అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలోనూ, అమిస్తాపూర్‌లోనూ ప్రచారం కొనసాగింది.

నిన్న ఆ పార్టీ.. నేడు ఈ పార్టీ

అడ్డాకుల: రాచాల చెందిన మాజీ ఎంపీటీసీ మణెమ్మతో పాటు మరి కొందరు శనివారం కాంగ్రెస్‌లో చేరగా ఆదివారం జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, మార్కెట్ డైరెక్టర్ చక్రపాణిరెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్ గూటికి చేరారు. అదేవిధంగా అడ్డాకులకు చెందిన నసీర్ శనివారం జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కేబీఆర్ గౌడ్, సీనియర్ నాయకుడు ఖాజామైనోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ విధంగా రెండు గ్రామాల్లో ఒక్క రోజులోనే పార్టీ మారడం ఆసక్తిని కలిగిస్తోంది.

వాగులో పడి వ్యక్తి మృతి

నవాబుపేట: ప్రమాదవశాత్తు వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నవాబుపేట మండలం కారూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రాజాపూర్ మండలం తిర్మలాపూర్‌కు చెందిన మహబూబ్ (50) ఊరూరు తిరుగుతూ సమోసాలు అమ్ముకొని జీవించేవాడు. అతడు వారం రోజులకోసారి ఇంటికి వెళ్లేవాడు. ఈ క్రమంలో వారం రోజుల కిందట సమోసాలు అమ్మేందుకు గాను నవాబుపేట మండలానికి వచ్చాడు. ఆదివారం కారూర్ వాగు చెక్‌డ్యాంలో అతడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతడు మద్యం మత్తులో వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు చెక్‌డ్యాంలో పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి బార్య సల్మాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పురుషోత్తం తెలిపారు.

చికిత్స పొందుతూ..

హన్వాడ: ఆటో బోల్తాపడిన ప్రమాదంలో గాయపడిన హైదరాబాద్ అత్తాపూర్ వాసి దేవరమోని నాగేష్ (42) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. అత్తాపూర్‌కు చెందిన లక్ష్మణ్, దేవరమోని నాగేష్, సత్యగిరి ఆటోలో శనివారం జమ్మి సేకరణ కోసం కోయిల్‌కొండకు వచ్చారు. జమ్మి ఆకుతో తిరిగి వెళ్తున్న క్రమంలో హన్వాడ మండలం పూజారితండా వద్ద ఎదురుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ఆటో అదుపుతప్పింది. అదే దారిలో నడుచుకుంటూ వస్తున్న హరి, శ్రీనివాసులును ఢీకొట్టి బోల్తా పడింది. ప్రమాదంలో ఆ ఇద్దరు వ్యక్తులతో పాటు ఆటోలో ఉన్న డ్రైవర్ సత్యగిరి, దేవరమోని నాగేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగేష్ మృతి చెందాడు. మృతుడికి భార్య జోల్కమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రవినాయక్ తెలిపారు.

రహదారి విస్తరణకు సర్వే

భూత్పూర్: చించోలి- భూత్పూర్ ఎన్‌హెచ్ 167 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఆదివారం భూత్పూర్ వద్ద సర్వేపనులు చేపట్టారు. కాంట్రాక్టర్‌కు చెందిన సివిల్ ఇంజనీర్ రహదారి సెంటర్ పాయింట్ నుంచి ఇరువైపులా 50 ఫీట్ల మేర బీటీ రహదారి నిర్మాణం కోసం సర్వే చేశారు. భూత్పూర్ నుంచి పాలకొండ బైపాస్ వరకు రహదారి పనులు చేపట్టనున్నట్లు తెలిసింది.

చేయూత

గండేడ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 1998–99 పదో తరగతి బ్యాచ్ మిత్రులందరూ తమతోపాటు చదువుకున్న కొండయ్య(దివ్యాంగుడు) కుటుంబానికి రూ.1.65 లక్షల ఆర్థికసాయం బాండ్ రూపంలో అందజేశారు. వెంకన్నగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్యగౌడ్, తిరుపతయ్య ఉన్నారు.

సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్సే

స్టేషన్ మహబూబ్‌నగర్: నిరుపేదల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం 32వ వార్డులో మహ్మద్ ఇద్రీస్ ఆధ్వర్యంలో ఆదివారం గ్యారంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు వార్డులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. కేవలం తమ అనుచరులకు ఇళ్లు ఇచ్చారని, అర్హులైన నిరుపేదలకు ఇవ్వలేదన్నారు. బీఆర్‌ఎస్ మరోసారి ప్రజలను మోసం చేయడానికి చూస్తోందని బుద్ధి చెప్పాలన్నారు. అధికారంలోకి రాగానే గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్‌అలీ, నాయకులు ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

అడ్డాకుల: మండలంలోని కందూర్ రోడ్డుపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. మూసాపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నర్సిములు, చెన్నమ్మ దంపతులు కందూర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో కందూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరో ద్విచక్రవాహనంపై రాగా రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నర్సిములు కాలుకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. ఆయన భార్యకు స్వల్ప గాయాలు కాగా మరో వాహనంపై ఉన్న ఇద్దరు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కార్యకర్తలే మా బలం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తమ బలం, బలగం బీఆర్‌ఎస్ కార్యకర్తలే అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌ల సమవేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యేలా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని, గత పదేళ్లలో రాష్ట్రంలో, జిల్లాలో, మహబూబ్ నగర్‌లో జరిగిన అభివృద్ధియే తమను మరో సారి అఖండ విజయం సాధించేలా చేస్తుందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి నెల, రెండు నెలలు మాత్రమే ఉండి వెళ్లే గెస్ట్ క్యారెక్టర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఫాం హౌస్‌లో పట్టణంలోని పలు కాలనీలతో పాటు, వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.


భజన వేడుకలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్: భవిష్యత్ తరాలకు ప్రాచీన కళలను అందించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అప్పన్నపల్లిలో శ్రీశివ మారుతి భజన మండలి అడుగుల భజన, అంజెల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మావతీకాలనీలో నీలికుల ఆత్మీయ సమ్మేళనం, శ్రీకాళికాదేవి, మహాకాళేశ్వరస్వామి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపిస్తామని వీరన్నపేట్‌లో కేటీఆర్ నగర్ కాలనీ వాసులు తీర్మానం చేశారు. ఈమేరకు ఆదివారం కాలనీ వాసులు సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ తప్ప మరే పార్టీ నేతలు రావద్దని అన్నారు. పట్టణకార్యదర్శి శివరాజు, రాములు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ 1.Syeda Sukaina Asma W/o Bilal Hussain, age:42 years, Occ:household 2.Bilal Hussain S/o Quamber Hussain age:51 year, Occ:Business ఇద్దరి నివాసము: 238/బి, Flat No.102 Pride Gold Residency, Puppalaguda, Rajendranagar, R.R.District ... Razia Begum W/o Mohd Rafi, age:40 years, Occ : household R/o H.No.1-8-21/2, T.D.Gutta, Mahabubnagar గారికి చెందిన Document No.16415/2018 ద్వారా రిజిస్టేషన్ ... వార్డ్ నెం.1, బ్లాక్ నెం.8 ... 131.50 చ.గ.ఃల ... తేది:07-08-2023 ... నెం.1-8-21/0 ... (5) రోజులలో ...

సం/- గోటూర్ వేణుగోపాల్, అడ్వకేట్
ఆఫీస్ # 1-2-1/2B, Near Boyapally, Rly Gate, Mahabubnagar. Cell:9849809019

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760